## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21..12.2018.**

# చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడిన నిందితుడి అరెస్ట్

***అతని వద్ద నుండి సుమారు రూ.1.50 లక్షల విలువగల 46 గ్రాముల బంగారం మరియు నేరానికి ఉపయోగించిన మోటారు సైకిల్ స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్. ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు లా & ఆర్డర్ డిసిపి జోన్-2 శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్ గారి పర్యవేక్షణలో దొంగతనాల నియంత్రణకు పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు బైకు దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది. 21. 12. 2018న విజయవాడ సత్యనారాయణపురం క్రైమ్ పోలీసులకు అందిన సమాచారము మేరకు బాకి రోహిత్ బాల అలియాస్ రోహిత్ (20) అనే నిందితుడిని సత్యనారాయణపురం ఎన్. ఆర్. పి. రోడ్డులో మోటారు సైకిల్‌పై అనుమానాస్పదంగా ఉండగా అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు గడచిన రెండు నెలల కాలంలో రెండు ప్రదేశాల్లో చైన్‌స్నాచింగ్‌కు పాల్పడినట్లు వెల్లడి కావడంతో ఇతన్ని అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి సుమారు రూ. 1. 50 లక్షల విలువైన 46 గ్రాముల ఒక బంగారు చైన్ మరియు ఒక బంగారు నాను తాడు మరియు నేరాలకు ఉపయోగించిన మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

నున్న పోలీస్‌స్టేషన్ పరిధి, కండ్రికకు చెందిన బాకి రోహిత్ బాల అలియాస్ రోహిత్ గతంలో తాపీపని, ఎలక్ట్రిక్ పనులు, ప్రస్తుతం గాంధీనగర్ ప్రాతంలో పైపుల ముఠాలో ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మద్యం ఇతర చెడు వ్యసనాలకు బానిసైన రోహిత్ అందినకాడికల్లా అప్పులు చేయడం జరిగింది. ముఠాలో ఆటోడ్రైవర్‌గా వచ్చే ఆదాయం వ్యవసనాలకు చాలకపోవడంతో నేరాలు చేయడం ద్వారా సులబంగా డబ్బు సంపాదించేందుకు సిద్దపడి ఇందుకు చైన్‌స్నాచింగ్‌లను మార్గంగా ఎంచుకున్నాడు. ఈ క్రమంలో 2018, అక్టోబర్ నెలలో రాత్రి సుమారు 11 గంటల సమయంలో మధురానగర్ సాయిబాబా గుడి సమీపంలో నడుచుకుంటూ వెళుతున్న ఒక వ్యక్తి వద్దకు వచ్చిన రోహిత్ అతనితో మాటలు కలిపి అకస్మాత్తుగా అతని మెడలో బంగారు చైన్ లాక్కుని చీకట్లో పారిపోవడం జరిగింది. అలాగే ది. 14. 12. 2018న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో పసుప తోట మూడవ లైనులో నడుచుకుంటూ వెళుతున్న ఒక వృద్దురాలి మెడలోని బంగారు గొలుసును మోటారు సైకిల్‌పై ఎదురుగా వెళ్ళి నిందితుడు ఆ వృద్దురాలి మెడలో ఉన్న రెండు పేటల బంగారు నానుతాడును తెంచుకుని మోటారు సైకిల్‌పై పారిపోవడం జరిగింది.

జరిగిన రెండు గొలుసు దొంగతనాలకు సంబంధించి సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో నార్త్‌జోన్ ఏసిపి శ్రీమతి శ్రావణి గారి పర్యవేక్షణలో సత్యనారాయణపురం ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. కనకారావు గారి ఆధ్వర్యంలో, క్రైమ్ ఎస్. ఐ శ్రీ ఎస్. రమేష్ కుమార్ గారు మరియు వారి సిబ్బందితో అనుమానాస్పదంగా ఉన్న నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ. 1. 50 లక్షల విలువైన 46 గ్రాముల బంగారం మరియు నేరానికి ఉపయోగించిన మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --